క్లుప్తంగా

అంబేడ్కర్‌కు ప్రముఖుల నివాళి



మచిలీపట్నంటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పలువురు ప్రముఖులు సోమవారం నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావు, రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎంయూడీఏ చైర్మన్ మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



కృష్ణా వర్సిటీలో నివాళులర్పిస్తున్న వైస్ చాన్స్‌లర్ రాంజీ, రిజిస్ట్రార్ ఉష

కోనేరుసెంటర్: బందరు మండలం కరగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంపీ వల్లభనేని బాలశౌరితో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మంత్రి ఆవిష్కరించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

జిల్లా పోలీసు కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆర్.గంగాధరరావు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అడిషనల్ ఎస్పీ వి.వి.నాయుడు, ఏఆర్ ఏఎస్పీ బి.సత్యనారాయణ, డీఎస్పీ సిహెచ్.రాజ తదిత రులు పాల్గొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి కె.రాంజీ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష పాల్గొన్నారు.

భక్తులకు అన్నసంతర్పణ



పెడన: బస్టాండు సమీపంలో ఉన్న శ్రీగణపతి, శ్రీసాయి, సీతారామాంజనేయస్వామి దేవస్థానం వద్ద శ్రీరామనవమి వేడుకలు ముగింపు సందర్భంగా సోమవారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య) తదితరులు స్వామి వార్లను దర్శించుకున్నారు. పట్టణ గౌడ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పటమట బలరామ్, చిల్లిముంత చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో నిర్వహించిన ఊరేగింపు కనులపండువగా సాగింది.

చలివేంద్రం ప్రారంభం

కోడూరు: స్థానిక పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయ వెనుక భాగంలోని రామకృష్ణాపురం బస్‌షల్టర్ వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచి వెన్నా షైనీ దీనిని ప్రారంభించారు. ప్రజలకు కూలింగ్ వాటర్ అందిస్తామని సర్పంచి చెప్పారు. కార్యదర్శి బొలిశెట్టి శేషగిరిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో విషు పూజలు



చల్లపల్లి: స్థానిక నిమ్మలతోట లోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విషు (కేరళ ఉగాది) సందర్భంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు భానూ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం పుష్పాభిషేకం, పంచహారతి, నవవిధ హారతి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

చల్లపల్లి: స్థానిక మచిలీపట్నం రోడ్డులోని రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సోదరుడు కొనకళ్ల జగన్నాథ రావు(బుల్లయ్య) శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కల్యాణి, ఎంపీపీ కోట విజయరాధిక తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘన నివాళి



అవనిగడ్డలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సింహాద్రి రమేష్ తదితరులు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పుస్తకాలను అందజేస్తున్న ఉప్పాల రాము తదితరులు



చల్లపల్లిలో నివాళులర్పిస్తున్న రాజులపాటి కల్యాణి, రాజులపాటి శివ తదితర నాయకులు

చల్లపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. చల్లిపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు రాజులపాటి కల్యాణి, హ్యూమన్ రైట్స్‌కౌన్సిల్ ఏపీ ప్రెసిడెంట్ రాజులపాటి శివ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెనిగళ్ల తారక జగదీష్, జుజ్జువరపు భాగ్యారావు, మేరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు. మంగళాపురం దళితవాడలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో వెయ్యి మందికి అన్న సంతర్పణ చేశారు.

గూడూరు మండలంలో..

గూడూరు: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు గూడూరు మండలంలో ఘనంగా జరిగాయి. తరకటూరు శివారు పర్ణశాలలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌పూల మాలలు వేసి నివాళులర్పించారు. గూడూరు ఎస్సీ కాలనీ, పటాన్‌పేట, రాయవరం, నారికేడాలపాలెం జరిగిన వేడుకలలో ఎంపీపీ సంగా మధుసూదనరావు డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గూడూరు మండల మాజీ అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు, రాష్ట్ర ఎస్సీసెల్ మాజీ కార్యదర్శి కారుమంచి కామేశ్వర రావు, ఆయా గ్రామాల నాయకులు కోళ్ల బాలకృష్ణ, జంపన రమాదేవి, స్థానిక అంబేడ్కర్ యూత్ పాల్గొన్నారు. ఆకుమర్రు, చిట్టిగూడూరు, తరకటూరు, పోలవరం, కంకటావ, గురిజేపల్లి, ముక్కొల్లు, కలపటం, కప్పలదొడ్డి గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ర్యాలీలు నిర్వహించారు.

నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

కృత్తివెన్ను: అణగారిన వర్గాలకు బంగారు బాట వేసిన అంబేడ్కర్ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని చినగట్టు, మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన విగ్రహాలకు ఎంపీపీ పూలమాలలు వేశారు. లక్ష్మీపురం దళితవాడలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ మైల రత్నకుమారి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగాధర్ పూలమాలలు వేశారు. జాన్‌రత్నం, కిషోర్, పల్లెపాలెం సర్పంచ్, ఎంపీటీసీలు కొల్లాటి రాజు, కృష్ణ, మహాలక్ష్మణుడు, వైఎస్సార్ సీపీ నాయకులు పులగం రాము, కూనసాని వాసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో.

అవనిగడ్డ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీతాయిలంక, పులిగడ్డ పాతకోట, రేగుల్లంకలో అంబేడ్కర్ విగ్రహాలకు సింహాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా అంబేడ్కర్ రాజ్యాంగం రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, పులిగడ్డ సర్పంచ్‌లు గౌరుముచ్చు ఉమా, దాసరి విజయ్‌కుమార్, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు గుర్రం బసవయ్య, నలుకుర్తి పృథ్వీరాజ్, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, షేక్ నజీర్‌బాషా, పులిగడ్డ పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వేకనూరులో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డీవై దాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. బందలాయి చెరువు, మోదుమూడి, కొత్తపేట, అవనిగడ్డ ఎనిమిదవ వార్డు, అశ్వరావుపాలెం, దక్షిణ చిరువోలులంక, ఎడ్లంకలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సాగిన జగన్ పరిపాలన

పెడన: బాబాసాహెబ్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు పెడన మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము) పెడనలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత పెడన తోటమూల సెంటర్‌లోని అంబేడ్కర్, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలు, మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్, మహాత్మ గాంధీ విగ్రహాలకు ఉప్పాల రాము పూలమాలవేసి నివాళులర్పించారు. ఉప్పాల రాము మాట్లాడుతూ.. డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సాగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి మహేష్, కటకం ప్రసాద్, గరికిముక్కు చంద్రబాబు, బుర్ర మహేష్, కోడూరు వాసు, గూడూరు జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, తిరుమాని శ్రీనివాసరావు, శిరివెళ్ల జయేష్, పిచ్చిక సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పుస్తకాలను ఈ సందర్భంగా పలువురికి అందజేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాలరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఇన్‌చార్జి తహసీల్దారు కె.అనిల్‌కుమార్, డీటీ సల్మా, ఆర్‌ఐ విజయలక్ష్మి, వీఆర్వోలు పాల్గొన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

లేడీ యాంప్తిల్ కళాశాలలో..

మచిలీపట్నంఅర్బన్: స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ వి.సుందరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

బంటుమిల్లి మండలంలో..

బంటుమిల్లి: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, తిరుమాని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారిబాబు, ఎంపీటీసీ ఎండీ కమాల్‌బాషా, కె.మహంతి ప్రసాదు, మట్టా నాగబాబు, పాలడుగుల బాబూరావు, సుజ్ఞానం మహేష్, డానియల్ తదితరులు పాల్గొన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ స్థానిక లక్ష్మీపురం సెంటర్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బంటుమిల్లి డీసీ చైర్మన్ బి.కాశీ తదితరులు పాల్గొన్నారు. జై భీం దళిత సంఘం ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. బంటుమిల్లి సచివాలయం వద్ద అన్నసంతర్పణ జరిగింది. సంఘం నాయకులు కె.సాగర్, ఎ.రాంకీ, మాజీ సర్పంచ్ ఎ.శ్యాంసోన్, ఎం.నరేష్ పాల్గొన్నారు.

కోడూరు మండలంలో..

కోడూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం వాడవాడలా నిర్వహించారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో దింటిమెరక, ఎస్సీకాలనీ, ముందడుగు, మందపాకల, లింగారెడ్డిపాలెం, నాయుడుపేట, ఉల్లిపాలెంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. వివిధ పార్టీ నేతలు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి వెన్నా షైనీ, కార్యదర్శి బొలిశెట్టి శేషగిరిరావు పర్యవేక్షణలో జయంతి వేడుకలు జరిపారు. వి.కొత్తపాలెంలోని ఎస్సీవాడలోని అంబేడ్కర్ విగ్రహానికి వైస్ ఎంపీపీ ముక్కు వెంకటేశ్వరరావు, సర్పంచి యలవర్తి నాంచారయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉల్లిపాలెం, హంసలదీవి పంచాయతీల వద్ద సర్పంచులు వెర్రి పావని, కొక్కిలిగడ్డ భీక్షాలు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించి, గ్రామ సభలను నిర్వహించారు. తొమ్మిదో వార్డులో జరిగిన జయంతి వేడుకల్లో ఎస్ఐ చాణిక్య పాల్గొన్నారు. అంబేడ్కర్ యూత సభ్యులు, మాలమహానాడు నేతలు పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో..

మోపిదేవి: దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేడ్కర్ అని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కొనియాడారు. మండలంలో వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మోపిదేవి కాలనీ వద్ద హైవే పక్కన డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పెదప్రోలు చైతన్య నగర్, ప్రశాంతి నగర్, కస్తాన్‌పాలెం, అన్నవరంలో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు చోడాబత్తిన పూర్ణచంద్రరావు, తలపుల సుధాకర్, అరజా వెంకట సుబ్బారావు, మత్తి వెంకట రాజాచంద్, సింహద్రి వెంకటేశ్వరావు, బందారు సూరిబాబు, తుటారం కృష్ణ, తుమ్మా వెంకటేశ్వరావు, పండలనేని వెంకటేశ్వరావు, రావి రాంప్రసాద్, పిండి వెంకటేశ్వరావు, కొక్కిలిగడ్డ మాధవరావు, గరికిపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక మండలంలో..

నాగాయలంక: దళిత ఐక్యవేదిక, ప్రజాసంఘాలు, వివిధ రాజీయ పార్టీల ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. నాగాయలంక పార్కు సెంటర్‌లో మండల ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ కలిదిండి రాజేష్, సర్పంచ్ కైతేపల్లి అంకాలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సీనియర్ దళిత నేత దాసి జీవరత్నం, మద్ది వెంకట నారాయణ(చిన్నారి) అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తోట సాయిబాబు, తానంకి వేణు, భట్టు జయపాల్, చిట్టా బాలపాపారావు, ఆకుతోట సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గణపేశ్వరం, పెదపాలెం, భావదేవరపల్లి, బర్రంకుల, టి.కొత్తపాలెం శివారు దేగలవారిపాలెం, మెరకపాలెం గ్రామాలలోని ముఖ్య కూడళ్లలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

ఘంటసాల మండలంలో..

ఘంటసాల: దేశానికి దిశ నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీటీసీ దిరిశం వెంకటలక్ష్మి అన్నారు. ఘంటసాల పెద్దగూడెంలోని శాఖ గ్రంథాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి వెంకటలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి దిలీప్, ముదునూరు శ్రీకాంత్, తలకటూరి భాగ్యారావు, దిరిశం విక్రమ్, కాకి వీరకృష్ణ, తూము బాల బాస్కరరావు పాల్గొన్నారు. అంబేడ్కర్ నగర్‌లో అంబేడ్కర్ యువజన సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రంథాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్టూర్పు సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, ఈఓ ఎస్.శ్రీలక్ష్మీ కృష్ణవేణి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.వి జయ ప్రసాద్, ఆర్ఐ కె.శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్ఆర్‌జీఎస్ ఎఫ్ఏ అలివేలు మంగమ్మ, ఏఓ బాలు, విద్యుత్తు శాఖ కార్యాలయంలో ఏఈ రవి కుమార్ సిబ్బందితో కలసి అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగురావుపాలెం, ఘంటసాలపాలెం, శ్రీకాకుళం, మల్లంపల్లి, తదితర గ్రామాల్లో ఆయా సర్పంచులు రాచూరి ప్రసాద్ బాబు, దోనె రజిని, ముప్పనేని రవి ప్రసాద్, బెల్లంకొండ అమలేశ్వరరావు, ఎంపీటీసీ తాడికొండ చిన్నా, ఘంటసాల పీహెచ్‌సీలో డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, చిట్టూర్పు నేతగానిపల్లెలో గ్రామస్తులు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఘంటసాల పెద్దగూడెంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దిరిశం వెంకటలక్ష్మి

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో..

మచిలీపట్నంటౌన్: ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ హక్కులను కల్పించి వారి అభ్యున్నతికి పాటు పడ్డ మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ సర్కిల్, రైల్వే స్టేషన్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహాలకు పేర్ని కిట్టు, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, పార్టీ నాయకులు బందెల థామస్ నోబుల్, గాదెల్లి డేవిడ్ శామ్యూల్, గూడవల్లి నాగరాజు, మాచవరపు రాంప్రసాద్, బేతపూడి రవి, గడిదేసి బాలజీసు, బూరగ రామారావు, ఎగ్గోని గాంధీ, భూపతి అంబేడ్కర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేర్ని కిట్టు నగరంలో కార్యకర్తలతో కలసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శారదా నగర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పేర్ని కిట్టు పూల మాలవేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ చిత్ర పటంతో కూడిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్పొరేటర్ యండ్రపాటి నాగేశ్వరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొక్కిలిగడ్డ శరత్‌కుమార్ పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ సద్రుద్దీన్ ఖురేషి, పేర్నికిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మలతో కలసి మల్కాపట్నంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. రాజుపేట కొత్తమసీదు సెంటర్‌లోని అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ వద్ద ముస్లీం జేఏసీ నాయకులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అచ్చేబా తదితరులు పాల్గొన్నారు. మల్కాపట్నం గుప్తా సెంటర్‌లో ఎమ్మార్పీస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో నాయకులు గంధ్రపు సీనయ్య మాస్టార్, బీడెల్లి మరియకుమార్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ తదితరులు

నారాయణపురం యానాదుల కాలనీలో కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, యానాదుల యూత్ సభ్యులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మగ్గాల కాలనీలో కార్పొరేటర్ మాచవరపు రామ్‌ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎగ్గోని గాంధీ, దార్ల చెన్నకేశవరావు, దమ్ము కేశవరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వలందపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అందరివాడు అంబేడ్కర్

కోనేరుసెంటర్: డాక్టర్ అంబేడ్కర్ అందరివాడని పేర్ని కిట్టు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...



మోపిదేవిలో నివాళులర్పిస్తున్న సింహాద్రి రమేష్‌బాబు



పటాన్‌పేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ మధుసూదనరావు



లక్ష్మీపురంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు



కోడూరు నాయుడుపేటలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



బంటుమిల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నాగాయలంక అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జీవరత్నం, చిన్నారి తదితరులు

● 250 మందికి వైద్య పరీక్షలు



మచిలీపట్నంటౌన్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా దళిత జాయింట్ యాక్షన్ కమిటీ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీటాకీస్ సెంటర్ సమీపంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో విజయవాడ హెల్ప్ ఆస్పత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. 250 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ గంగాధర్‌రావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు), మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తదితరులు సందర్శించారు. గంధ్రపు సీనయ్య మాస్టార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ బాధ్యులు పాల్గొన్నారు.

● వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తు చేసుకోండి

చల్లపల్లి: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై అందించే వ్యవసాయ యంత్ర పరికరాల కోసం అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాయిసింధు సోమవారం సూచించారు. ట్రాక్టర్, స్ప్రేయర్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అర్హులు ఆయా ప్రాంతాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

● పెదప్రోలులో ఉచిత వైద్యశిబిరం

మోపిదేవి: మండలంలోని పెదప్రోలు గ్రామంలో విజయవాడకు చెందిన గిరిధర్ ఈఎన్‌టీ హాస్పిల్ ఆధ్వర్యంలో డాక్టర్ పి.వి.మధుసూదనశర్మ, డాక్టర్ పి.శ్వేత సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గోపాలకృష్ణమూర్తి వంటివద్ద జరిగిన ఈ మెడికల్ క్యాంపులో వంద మందికి పైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పాలిమెట్ల ఏసుబాబు ప్రారంభించారు.

● కమలాపురంలో గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పెడన: మండలంలోని కమలాపురంలో గ్రామ దేవత గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ సోమవారం ఘనంగా జరిగింది. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● 100 మందికి నేత్ర వైద్య సేవలు

మచిలీపట్నంటౌన్: బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రాజుపేట మగ్గాలకాలనీలో సోమవారం నేత్ర వైద్య శిబిరం జరిగింది. నేత్ర వైద్య నిపుణులు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ జి భానుమూర్తి పాల్గొని వంద మందికి నేత్ర పరీక్షలు చేశారు. ఏడుగురికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి సర్వజన వైద్యశాలకు సిఫార్సుచేశారు. వైద్య శిబిరానికి కొడాలి అంజయ్య, బొందిలి నాగమ్మ, మోడరన్ ఐ ట్రస్ట్ నిర్వాహకులు నియాజుద్దీన్ సహకారం అందించారు.

● స్వచ్ఛ చల్లపల్లికి రూ.లక్ష విరాళం

చల్లపల్లి: స్వచ్ఛ, సుందర చల్లపల్లి కోసం నిరంతరం కృషి చేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు దాసరి రామ్మోహనరావు సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. తన భార్య దాసరి స్వర్ణలత నాల్గో వర్ధంతి సందర్భంగా సోమవారం స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం విరాళం చెక్కును ట్రస్టు సభ్యులు నల్లూరి రామారావుకు అందజేశారు.

● విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం భవనం ప్రారంభం

కోనేరుసెంటర్: జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో నిర్మించిన రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం భవనాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరితో కలిసి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన రిటైర్డు పోలీసు అధికారులను ఆయన అభినందించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

● విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మచిలీపట్నంఅర్బన్: విద్యార్థులు తాత్కాలిక ప్రలోభాలకు లోనుకాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ డి.కె. బాలాజీ సూచించారు. లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు షాహిద్ బాబు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ రాయన్న, హాస్టల్ సంక్షేమాధికారి నటరాజు రాణి పాల్గొన్నారు.

● ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ఘంటసాల: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాకారం అవుతుందని చిట్టూర్పు సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు అన్నారు. చిట్టూర్పు సచివాలయంలో ప్రకృతి వ్యవసాయంపై సోమవారం గ్రామ సభ జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఎల్–1 అచ్చిమాంబదేవి, ఎల్–2 వీర వెంకట్రావు, ఎల్–3 లత పాల్గొన్నారు.

● స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): ఎస్సీ వర్గాల వారు రాయితీపై స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ ఈడీ షేక్ షాహెద్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. సేవలు, రవాణా, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 840 యూనిట్లకు అనుమతి ఉందని వివరించారు. 21 నుంచి 50 ఏళ్ల మధ్యవారు అర్హులని తెలిపారు. తెల్లరేషన్ కార్డు, కుల, ఉపకుల ధ్రువీకరణ పత్రాలు ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు మండల, పట్టణ స్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపికచేస్తామని వివరించారు.

● ఉపాధి పనులు ప్రారంభం

అవనిగడ్డ: మండలంలోని పులిగడ్డలో ఉపాధి పథకం పనులను సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

● అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

అవనిగడ్డ: అగ్నిమాపక వారోత్సవాలను ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు సోమవారం ప్రారంభించారు. అగ్నిమాపక అధికారి పి.ఎస్.వి.వి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ.. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే 101కు సమాచారం ఇచ్చి ప్రమాద నష్టాన్ని నివారించాలని సూచించారు. ఈ సందర్భంగా వారోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు.

● శ్రీకన్యకాంబ ఆలయంలో నేడు శ్రీచక్రార్చన

నాగాయలంక: మండల ఆర్యవైశ్య సంఘం, నాగాయలంక శ్రీవాసవీ సేవాదళ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి సమన్విత శ్రీపార్వతీ సమేత శ్రీనగరేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చిట్టా సాంబశివరావు సోమవారం తెలిపారు. ఆధ్యాత్మిక వేడుకలో భాగంగా ఉదయం పది గంటలకు హైదరాబాద్‌కు చెందిన సుజాత నేతృత్వంలో పృథ్వీ శ్రీ చక్రార్చన జరుగుతుందని పేర్కొన్నారు. 11 గంటలకు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి ప్రవచన కార్యక్రమం జరుగుతుందన్నారు.